:: “శ్రీమద్రామాయణం – **బా ల కా ం డ** – సకలసంపత్ప్రదం” ::

:: రచన : శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యులు – గానం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ – 28.10.2021 ::

**01.** పల్లవి :

ఈతడే రఘురాము డీతడేకాంగవీరుడు ।
ఈతడు చేసిన చేత లెన్నియైనా కలవు ॥ ॥ ఈతడే ॥

**02.** చరణం :

ఖరదూషణాదులను ఖండతుండములు సేసె ।
అరుదుగా వాలినొక్క యమ్మున నేసె ।
సరవి కొండలచేత సముద్రము బంధించె ।
ఇరవై విభీషణునికిచ్చె లంకారాజ్యము ॥ ॥ ఈతడే ॥

**03.** చరణం :

కూడపెట్టె వానరుల, కుంభకర్ణాది దైత్యుల ।
తోడనే రావణుజంపె దురము గెల్చె ।
వేడుకతో సీతాదేవి గూడెను పుష్పకమెక్కె ।
ఈడు జోడై సింహాసన మేలె నయోధ్యలోన ॥ ॥ ఈతడే ॥

**04.** చరణం :

పుడమి యంతయు గాచె పొందుగా తనంతలేసి ।
కొడుకుల గాంచెను కుశలవుల ।
యెడయక శ్రీ వేంకటేశుడై వరములిచ్చె ।
అడరి తారక బ్రహ్మమై ఇదె వెలసె ॥ ॥ ఈతడే ॥

\- - -